ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

– ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటస్వామి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 4 : సీపీఎస్ రద్దుతోపాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తానని టీఎస్ సీపీఎస్ ఈయూ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి అన్నారు. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఓటర్ల నమోదు తదితర అంశాలపై చర్చించేందుకు బుధవారం ఖమ్మంలో సీపీఎస్ జిల్లా నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖమ్మం–నల్గొండ–వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ, లెక్చరర్ల ఓటర్లు తన గెలుపు కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయ, లెక్చరర్ వెంకటస్వామి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చర్ల శ్రీనివాసరావు, వరంగల్ జిల్లా సీపీఎస్ అధ్యక్షుడు జీవన్‌కుమార్‌తోపాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఆరట్టు ఉత్సవం

స్వామివారికి నదీస్నానం ఆచరిస్తున్న భక్తులు

మధిర, డిసెంబర్ 4: మధిర పట్టణంలోని లడకబజార్‌లోని అయ్యప్పనగర్‌లో ఉన్న అయ్యప్పస్వామికి బుధవారం స్థానిక వైరానదిలో భక్తుల కోలాహలం మధ్య ఆరట్టు ఉత్సవం(నదీ స్నానం) నిర్వహించారు. వారం రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు స్వామి వారి నదీ స్నానంతో ముగిశాయి. స్వామివారి ఆలయం వద్ద నుంచి ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో భక్తులు కోలాహలం మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వైరానది వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని నదీస్నానం ఆచరించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. చలువాది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవివెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, పాసిగంటి గాంధీ, కుంద పుల్లారావు పాల్గొన్నారు.

జల్లేపల్లిలో గ్రామసభ రసాభాస

జల్లేపల్లిలో జరుగుతున్న గ్రామసభ

తిరుమలాయపాలెం, డిసెంబర్ 4: మండలంలోని జల్లేపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామసభ రసాభాసగా సాగింది. గ్రామ సభలో తీర్మానాల ఆమోదం విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, కాంగ్రెస్ నాయకుడు పోట్ల కిరణ్‌కుమార్, గ్రామపెద్దలు పోట్ల జగదీష్, దివ్వెల శ్రీనివాస్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో భూప్రకంపనలు

వైరాటౌన్/సత్తుపల్లి టౌన్/పెనుబల్లి/కూసుమంచి/వేంసూరు/కారేపల్లి, డిసెంబర్ 4: జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఉదయం 7.26 నిమిషాల సమయంలో 3 నుంచి 5 సెకండ్ల వరకు భూమి ఒక్కసారిగా కంపించింది. భూమి కంపించిన విషయంపై ఏం జరుగుతుందో అర్థంకాక ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.

ఘనంగా రోశయ్య వర్ధంతి

మధిర, డిసెంబర్ 4: పట్టణంలోని వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కళ్యాణ మండప అధ్యక్షుడు కురుకెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాళ్ల శ్రీనివాసరావు, వనమా ఝాన్సీలక్ష్మి, వనమా సూరి, రంగా హనుమంతరావు, కపిలవాయి జగన్మోహన్‌రావు, చేడే కోటేశ్వరరావు, గుండెలా ముత్తయ్య పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

వైరారూరల్,డిసెంబర్ 4: మండలంలోని రెబ్బవరం గ్రామానికి చెందిన జాలాది పార్థసారథి ఖమ్మంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతిచెందాడు. 2003 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు విరాళాలు సేకరించి బుధవారం పార్థసారథి కుటుంబ సభ్యులకు రూ. 2.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సతీష్, హరి, శ్రీనివాసరెడ్డి, కిరణ్, శ్రీను, మల్లేష్, సీజీ కృష్ణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

అమ్మకం

★ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సత్తుపల్లి బ్రాంచి వారి ఈ క్రింది వాహనములు అమ్మకమునకు కలవు. AP20AN-9777 NEW HOLLAND 3630-212, TS28T-5476 TATA ACE -2018, TS04UA-8386 AL DOST-2015, MACH-0559 KARTAR TAF 360 TRACK - 2019, AP37DE -3813 SWARAJ 735FE -2017, AP16TB -9455 TATA LPT 1109 -2010, సంప్ర: 9666382345, 9000014364
KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

★ ప్రముఖ ప్రసిద్ధిగాంచి కంపెనీలో Team Leaders గా కొత్తగూడెం పరిపర ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను., Qly. 10th, ఆపైన, Age : 25సం॥పైన, సంప్ర ॥ 9393055164
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ధాన్యం కొనండి సారూ..

బ్రాహ్మణపల్లి కొనుగోలు కేంద్ర వద్ద రైతు వేడుకోలు

ధాన్యం కొనుగోలు చేయాలంటూ కోరుతున్న రైతు తేరాల రఘుపతి

బోనకల్లు, డిసెంబర్ 4: నా ధాన్య కొనండి సారూ.. అంటూ ఓ రైతు అధికారులను వేడుకోవాల్సిన పరిస్థితి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి కొనుగోలు కేంద్రం వద్ద కనిపించింది. ఐకేపీ, వ్యవసాయ అధికారులు పలు నిబంధనలతో ఇబ్బందులు గురి చేస్తూ కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రాహ్మణపల్లికి చెందిన రైతు తేరాల రఘుపతి 300 బస్తాలను ఆరబోసుకొని ధాన్యం కొనుగోలు చేయాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. అయినప్పటికీ వారు పట్టించుకోకుండా ఒకసారి తేమశాతం ఉందని, మరోసారి ధాన్యం దొడ్డుగా ఉందని చెబుతూ కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నారు. రైతు 20 రోజులుగా కొనుగోలు కేంద్రం వద్దే ఉంచినప్పటికీ ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నిస్తే.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. అంటూ అధికారులు బెదిరిస్తున్నారని వాపోయాడు. ఒక్కరైతు కోసం ధాన్యం తరలించడం ఇబ్బందులు అవుతాయని, ఖర్చు రైతే భరించాలని ఐకేపీ, వ్యవసాయ అధికారులు చెప్పారని, ఖర్చులు భరిస్తానని చెప్పినా కొనడం లేదుని రైతు తెలిపాడు. ఇప్పటికైనా మార్కెటింగ్ అధికారులు స్పందించి రైతులను ఇబ్బందులకు గురికాకుండా చూడాలని వేడుకుంటున్నాడు.

రూ.5లక్షల నగదు.. ఆరు తులాల బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు

బ్రాహ్మణపల్లిలో చోరీ



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న వైరా ఏసీపీ రెహమాన్, ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

వైరాటౌన్, డిసెంబర్ 4: వైరా పట్టణంలోని అంతర్భాగమైన బ్రాహ్మణపల్లి అగ్రహారంలో ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అప్జల్ తన భార్యకు అనారోగ్యం కారణంగా హైదరాబాద్ వెళ్లారు. బుధవారం ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండడం చూసి లోపలకి వెళ్లి పరిశీలించగా రూ.5లక్షల నగదు.. ఆరు తులాల బంగారం చోరీ

జరిగినట్టు గుర్తించారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కౌంటర్‌లో రూ.10వేలు చోరీ

వైరా పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని వస్త్ర దుకాణంలో ఓ వ్యక్తి బట్టలు కొంటున్నట్లు నటించి కౌంటర్‌లో ఉన్న రూ.10వేలు అపహరించి పారిపోయాడు. యజమాని ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన తహసీల్దార్

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న దృశ్యం

వైరాటౌన్, డిసెంబర్ 4: వైరా సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలలో బుధవారం తహసీల్దార్ కెవి.శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ మెస్ సరుకుల నాణ్యత తదితరాలపై సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ విచారణ జరిపారు. బుధవారం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సర్వేయర్, ఇతర సిబ్బందితో వెళ్లి పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించగా 597 మందికి 542 మంది హాజరు కాగా, 55మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మెనూ పరిశీలించామని, అన్నీ సక్రమంగానే ఉన్నాయని సంతృప్తి చెందారు. వీరి వెంట ప్రిన్సిపాల్ దేవులపల్లి సమత, డిప్యూటీ వార్డెన్‌లు ఉన్నారు.

సంజీవయ్యకు నివాళి

నివాళి అర్పిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 4: మండలంలోని సుబ్లేడు మాజీ సర్పంచ్ పోలెపొంగు సంజీవయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం విధితమే. సుబ్లేడులో బుధవారం జరిగిన దశదిన కర్మకు బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, పలువురు నాయకులు సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బోడ మంగీలాల్, పోగుల కరుణ, బత్తుల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో చండీహోమాలు

ఎర్రుపాలెం, డిసెంబర్ 4: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఆదేశానుసారం ఆలయంలో బుధవారం చండీహోమాన్ని నిర్వహించారు. దేవస్థాన వేదపండితులు, అర్చకులు, పురోహితులతో ఈ యాగాన్ని జరిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.జగన్మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటన

సత్తుపల్లి, డిసెంబర్ 4: మండల పరిధిలోని బుగ్గపాడులో నిర్మించిన మెగా ఫుడ్‌పార్క్‌లోని కొన్ని పరిశ్రమలను గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు హాజరై ప్రారంభిస్తారని ఎమ్మెల్యే మట్టా రాగమయి బుధవారం తెలిపారు.

ట్రాక్టర్, ఆటో ఢీ

మామిళ్లగూడెం, డిసెంబర్ 4 : ఆటోను ఓ ట్రాక్టర్ ఢీ కొట్టడంతో నలుగురికి గాయాలైన ఘటన ఖమ్మం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతకాని మండలం గాంధీనగర్ నుంచి ప్రయాణికులతో ఖమ్మం వస్తున్న ఆటోను బోనకల్ రోడ్డు సెయింట్ మేరీ ఉన్నత పాఠశాల వద్ద ఎదురుగా ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఆటోడ్రైవర్‌తోపాటు ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు బాధితులను ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికుడు నండూరి మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఖమ్మం డిపోలో వనభోజనాలు

ఖమ్మం, డిసెంబర్ 4 : ఖమ్మం డిపోలో రెండోరోజు బుధవారం వనభోజన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆటలపోటీలు, పాటల పోటీలు, డాన్స్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు డిపో మేనేజర్ పి.దినేష్‌కుమార్ బహుమతులు అందజేశారు.

దివ్యాంగులకు బహుమతులు అందజేత

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 4 : ప్రభుత్వం దివ్యాంగుల సౌకర్యార్థం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని సమగ్ర శిక్ష జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి యలగందుల రాజశేఖర్ అన్నారు. ఖమ్మంలోని గుట్టలబజార్‌లో ఉన్న భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఈవో శైలజాలక్ష్మి, హెచ్ఎం గాయత్రి, విజయ, లావణ్య, సరిత, రామ్‌సింగ్, సుభద్ర పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయులకు శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 4 : డీఎస్సీ–2024 ద్వారా నియమితులైన ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు అవగాహన కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీన ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. ఖమ్మంలోని నయాబజార్ పాఠశాలలో జరిగే ఈ శిక్షణకు ప్రత్యేక విద్య ఉపాధ్యాయులతోపాటు, ఎస్‌జీటీ నుంచి ఎస్ఏ ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులు కూడా హాజరుకావాలని కోరారు. కోఆర్డినేటర్‌గా యలగందుల రాజశేఖర్ వ్యవహరిస్తారన్నారు.

మాజీ ఎంపీపీ ఊడుగు రామయ్య మృతి

తిరుమలాయపాలెం, డిసెంబర్ 4: మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఊడుగు రామయ్య(90) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఉడుగు రామయ్య మండల పరిషత్ తొలి చైర్మన్‌గా పనిచేశారు. రామయ్య మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, పలువురు నాయకులు రామయ్య భౌతికఖాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. నేడు(గురువారం) తన కొక్కిరేణిలో రామయ్య అంత్యక్రియలు జరుగనున్నాయి.

ప్రశాంతంగా నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 4 : జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో 3, 6, 9వ తరగతుల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల అంచనా కోసం పరఖ్ సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే–2024 నిర్వహించారు. బుధవారం జరిగిన పరీక్షలో 24,04 మంది విద్యార్థులు, 339 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ అబ్జర్వర్‌గా నియమించిన సందీప్‌తివారీ పర్యవేక్షించారు. జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, అకడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ, డీసీఈబీ సెక్రటరీ నారాయణ పలు కేంద్రాలను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.

ప్రాన్ నెంబర్లను వెంటనే కేటాయించాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 4 : డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లు వెంటనే కేటాయించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ట్రెజరీ అధికారులను కలిసి ప్రాతినిధ్యం చేశారు. ఉద్యోగంలో చేరి మూడు నెలలు గడుస్తున్నా నేటికీ ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్లు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.

డిసెంబర్ 6న జాబ్ మేళా

మామిళ్లగూడెం, డిసెంబర్ 4 : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మాధవి బుధవారం ప్రకటనలో తెలిపారు. మెడ్‌ప్లస్ మెడికల్ దుకాణాల్లో హైదరాబాద్‌లో పని చేసేందుకు ఆసక్తి ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 6వ తేదీన నగరంలోని టేకులపల్లిలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళా ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఫార్మసిస్ట్–40, సీఎస్ఏ –50, జూనియర్ అసిస్టెంట్–100, ఆడిట్ అసిస్టెంట్–30 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఎంపికైన వారికి ప్రతి నెలా 12 నుంచి 25 వేల వరకు వేతనంగా ఇవ్వడంతోపాటు ఉచిత వసతి, సేల్స్ ఇన్సెంటివ్ ఉంటాయని 18 నుంచి 30 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్–9346991009కు సంప్రదించాలని తెలిపారు.

క్యాన్సర్‌తో బాలిక మృతి

ముదిగొండ, డిసెంబర్ 4: క్యాన్సర్‌తో బాలిక మృతిచెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని యడవల్లికి చెందిన చెన్నూరి స్పందన (17) విద్యార్థి క్యాన్సర్‌తో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. చిన్న వయస్సులోనే తమ కుమార్తె తిరిగిరాని వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

కాంగ్రెస్‌వి అన్నీ ఉత్తుత్తి హామీలే..

మధిర, డిసెంబర్ 4: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్ని బూటక హామీలేనని రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్కూరు రింగ్‌సెంటర్ నుంచి జమలాపురం వరకు జరిగిన బైక్‌ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన అంత అలీబాబా అరడజను దొంగలు సినిమాను తలపిస్తుందని ఎద్దేవా చేశారు. సీఎం తుపాకీ రాముడ్ని మించిన మాటలతో నెట్టుకొస్తూ పాలన చేస్తున్నారన్నారు. నాగేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకోండి

కూసుమంచి, డిసెంబర్ 4: కూసుమంచి మండలం మల్లేపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం గ్రామానికి చెందిన నిరుపేదలు, ఇండ్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కరుణ శ్రీ బుధవారం కోరారు. గురు, శుక్ర, శని వారాల్లో తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అయ్యప్ప మాలధారులకు నిత్యాన్నదానం

కారేపల్లి, డిసెంబర్ 4: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలధారులకు నిత్యాన్నదాన్న కార్యక్రమాన్ని సీఐ బి.తిరుపతిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలన్నారు. గురుస్వాములు శ్రీను, బిలకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

వైరాటౌన్, డిసెంబర్ 4: ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్‌టీసీ బస్సుల సంఖ్య పెంచాలని బుధవారం వైరాలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సివై. పుల్లయ్య, వైరా డివిజన్ కార్యదర్శి యలదండి బాబు, బండారు భద్రయ్య, కె.దర్గయ్య, నాయకులు బద్రి, హనుమంతరావు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 4 : నగరంలోని శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై బుధవారం అవగాహన కల్పించారు. పాఠశాలలో ట్రాఫిక్ పోలీస్ అధికారి సాంబ విద్యార్థులకు వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలపై వివరించారు. అనంతరం విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీజీఎం చేతన్ మాధుర్, ప్రిన్సిపాల్ శర్మ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి హోండా అమేజ్ 3జి వాహనం

కొత్త వాహనాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం, డిసెంబర్ 4 : హోండా అమేజ్ 3జి కొత్త వాహనాన్ని బుధవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఖమ్మంలోని గ్రీన్ హోండా షోరూంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు, ఐఎంఏ ఉపాధ్యక్షులు శ్రీదేవి చేతుల మీదుగా వాహనాన్ని ఆవిష్కరించారు. గ్రీన్ హోండా ఎండీ కపిల్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ వాహనంలో అనేక కొత్త ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. ఇంటిలిజెంట్ ఏడీఏఎస్, కొలీజియన్ మెటిగేషన్ సిస్టమ్, లైన్ వాచ్ కెమెరా, 8.5 ఇంచ్ ఎల్ఈడీ టచ్ స్క్రీన్, ఎల్ఈడీ ఫాగ్‌లైట్స్, 4 సిలిండర్ ఇంజిన్ వంటి ప్రత్యేకలు ఉన్నాయన్నారు. అనంతరం కత్తి నెహ్రూకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఈవో వివేక్, జీఎం సారంగ్, సేల్స్ మేనేజర్ ఉపేందర్, సర్వీస్ మేనేజర్ శివ పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 4: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించేందుకు కేంద్ర విద్యాశాఖ బుధవారం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షను మండలంలో నిర్వహించారు. పరీక్షా కేంద్రాలైన టాలెంట్, వాణీ, త్రివేణి, వీ.వీ., జ్యోతినిలయం పాఠశాలలతో పాటు, టీఎంఆర్ఎస్ సత్తుపల్లి బాలుర పాఠశాలలను ఎంఈవో రాజేశ్వరరావు తనిఖీ చేశారు.

నేడు మండలంలో బీఆర్ఎస్ నేతల పర్యటన

ఎర్రుపాలెం, డిసెంబర్ 4: మండలంలో గురువారం బీఆర్ఎస్ నేతలు లింగాల కమలరాజు, కొండబాల కోటేశ్వరరావు, చావా రామకృష్ణ, చిత్తారు నాగేశ్వరరావు పర్యటించనున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పర్యటనలో భాగంగా తొలుత మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందజేస్తున్న మెనూ, సౌకర్యాలు పరిశీలించిన అనంతరం పెగళ్లపాడు గ్రామంలో జరిగే ఓ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు.

చివరి భూములకు సాగునీరు ఇస్తాం..

కాలువను పరిశీలిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఇంజినీర్

ఎర్రుపాలెం, డిసెంబర్ 4: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో దెబ్బతిన్న చెరువులను, ఎన్ఎస్పీ కాలువలను కల్లూరు సూపరింటెండెంట్ ఇంజినీర్ వాసంతి బుధవారం పరిశీలించారు. మైలవరం బ్రాంచ్ కెనాల్‌లో దెబ్బతిన్న యూటీలను వెంటనే పాక్షికంగా ఇసుక బస్తాలతో నీరు వృథా కాకుండా రిపేర్ చేసి చివరి భూముల వరకు నీరు అందిస్తామని తెలిపారు. శాశ్వత మరమ్మతులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధిర ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ సీ.హెచ్.రామకృష్ణ, జేఈలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవోగా నారాయణాచార్యులు

వేంసూరు, డిసెంబర్ 4: మండల పరిధిలోని కందుకూరు గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కార్యనిర్వహణాధికారిగా పీ.నారాయణచార్యులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నారాయణచార్యులు ఖమ్మం నుంచి బదిలీపై ఇక్కడకు రాగా ఇక్కడ పనిచే